చివరి దశకు 'ఇందిరమ్మ' సర్వే

- నగరంలో 98 శాతం సర్వే పూర్తి
- సెలవు రోజుల్లోనూ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు



సర్వేను తనిఖీ చేస్తున్న బల్దియా కమిషనర్



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చివరిదశకు చేరింది. ఇప్పటి వరకు 98 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 3,20,831 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 3,03,816 మందికి సర్వే చేశారు. అందులో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 57,391 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు 55,768 దరఖాస్తులు పూర్తిచేశారు. బల్దియాలో ఇప్పటివరకు 98 శాతం సర్వే పూర్తిచేసినట్లు తెలిపారు.

క్షేత్రస్థాయిలో కమిషనర్ పర్యవేక్షణ

నగరంలోని 60 డివిజన్లలో జరుగుతున్న సర్వేను సూపర్‌వైజర్లు పరిశీలిస్తున్నారు. సర్వే జరుగుతున్న కాలనీల్లో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు.

మిగిలిపోయినవి కొన్నే..

నగర పరిధిలో 98 శాతం సర్వే పూర్తికాగా మిగతా 1500 దరఖాస్తులు మాత్రమే మిగిలిపోయాయి. వీటిలో ఎక్కువ శాతం దరఖాస్తుల్లో ఇచ్చిన ఇంటి నంబర్లలో లేకపోవడం, మొబైల్ ఫోన్‌లో స్పందించక పోవడం, ఫోన్‌లు స్విచ్ఛాఫ్ వంటి సమస్యలు వస్తున్నాయని సర్వేయర్లు, సూపర్‌వైజర్లు తెలిపారు.

సిబ్బంది పనితీరు భేష్..

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ సిబ్బంది విజయవంతంగా పూర్తి చేశారని బల్దియా కమిషనర్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఎప్పటికప్పుడు మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేశారని అన్నారు. క్షేత్రస్థాయిలో తాను పర్యటించి సర్వేను గమనించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న సిబ్బందిని ప్రశంసించారు.

ఇళ్లలో డబ్బులు, నగలు ఉంచొద్దు

మోపాల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్తుంటారని, ఇలాంటి సమయంలో డబ్బులు, బంగారు ఆభరణాలు ఉంచొద్దని మోపాల్ ఎస్సై యాదగిరి గౌడ్ శనివారం పేర్కొన్నారు. ఇళ్లకు తాళాలు ఉండటాన్ని గమనించి దుండగులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. కావున నగదు, డబ్బులను తమ వెంట తీసుకెళ్లడమో.. బ్యాంకు లాకర్లలో భద్రపర్చడమో చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందేలు, జూదం ఆడటం నేరమని పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. అనవసర క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. మద్యం సేవించి బైక్, కారు నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలుకు వెళ్లాల్సిన పరిస్థితిని తెచ్చుకోవాలని ఎస్సై సూచించారు.

డిచ్‌పల్లి: సంక్రాంతి సెలవుల్లో ఊర్లకు, విహార యాత్రలకు వెళ్తున్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. వేరే గ్రామాలకు వెళ్తున్న వారు తమ ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో పెట్టవద్దన్నారు. ఇంటి లోపల, బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊరికి వెళ్తున్న సమయంలో ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉంచొద్దని, బ్యాంకు లాకర్లలో పెట్టుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఊర్లకు వెళ్లే సమయంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌తో పాటు ఇంటి పక్కల వారికి చెప్పి వెళ్లాలని పేర్కొన్నారు.

ఆటోలో ప్రచారం

ఖలీల్‌వాడి: నగరంలోని గౌతంనగర్‌లో సంక్రాంతికి ఊర్లకు వెళ్తున్న వారు జాగ్రత్తలు వహించాలని ఆటోలో మూడో టౌన్ ఎస్సై హరిబాబు శనివారం ప్రచారం నిర్వహించారు. కాలనీలో ఉండేవారు వేరే గ్రామాలకు వెళ్తున్నప్పుడు తీసుకునే జాగ్రత్తలను ఆటోలో సౌండ్ బాక్స్ ద్వారా వివరించారు. ఊర్లకు వెళ్లేవారు చుట్టుపక్కల ఇంటి వారికి, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

క్లుప్తంగా

సాయన్న ఆశయాలను కొనసాగించాలి



మోపాల్: సాయన్న ఆశయాలను నేటి యువత కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని సీపీఐఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ జిల్లా నాయకుడు చంద్రపు సాయాగౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో సాయన్న వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సాయాగౌడ్ మాట్లాడుతూ.. జిల్లాలో జరిగిన అనేక పోరాటాల్లో సాయన్న కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజాపంథా పేదల పక్షాన అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు దండు గంగమల్లు, నారాయణ, గాజుల గంగారాం, రాజు, సిర్పూర్ ఎర్రన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సిరికొండ: లొంక క్షేత్రంలో గత రెండేళ్లుగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నసత్రంలో నిస్వార్థంగా వంట చేస్తున్న సొప్పరి బాలయ్య, బియ్యపు సాంబయ్యను ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. వారే స్వంతంగా ఆలయానికి వచ్చి ఎలాంటి లాభాపేక్ష లేకుండా రెండేళ్లుగా వంట చేస్తున్నారని సభ్యులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేయాలి



సిరికొండ: అమరవీరుల స్మారకార్థం గడ్కోల్‌లో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా నాయకురాలు రమ కోరారు. గడ్కోల్‌లో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 15, 16వ తేదీల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పుష్పలత, లావణ్య, లత, రామగంగు, గంగామణి, విజయ, సావిత్రి, బాలలక్ష్మి, మణెమ్మ, ఇంద్రజ, సాయమ్మ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి



నిజామాబాద్ రూరల్: నగరంలోని సరస్వతినగర్ శబ్ద తరంగిణి సంస్థ కార్యాలయంలో శనివారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు షేర్ల దయానంద్ వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నారాయణ, ప్రభాకర్‌రావు, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, లక్కంరెడ్డి, రమేశ్, మనోహర్, రవి, బాబురావు, లింబాద్రి, రామదాసు తదితరులు పాలొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలోని కుమార్‌గల్లీలో పలువురు వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ సీఐ ప్రసాద్ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించొద్దని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. రాంగ్‌రూట్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు వరం సీఎంఆర్ఎఫ్



కొలిప్యాక్‌లో చెక్కులు అందజేస్తున్న సొసైటీ మాజీ చైర్మన్



జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: ఆపదలో మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని, ఇది బాధితులకు వరంలాంటి దని సొసైటీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. జక్రాన్‌పల్లిలోని కొలిప్యాక్ గ్రామంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు మద్దుల రమేశ్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, పన్నాల తిరుపతి, దినేశ్, శ్రీనివాస్, శంకర్, మోహన్, సాగర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ సర్పంచ్ నర్సారెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రూరల్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, నాయకులు గన్న లక్ష్మణ్, అక్బర్, సాయిలు, నట్ట తిరుపతి, సుదీర్, జనార్దన్, చిన్న గంగారాం, ప్రశాంత్, సొప్పరి ప్రశాంత్, చింటు, బాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



ఓబన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న సాయిబాబాగౌడ్



రెంజల్ మండలం సాటాపూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతిని స్థానిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, స్థానిక కౌన్సిలర్ ఖాందేష్ సంగీత పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఓబన్న తన తొమ్మిది వేల మంది సైనికులతో కలిసి బ్రిటిష్ వారిపై వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఓబన్న జీవిత చరిత్రను ప్రాథమిక విద్య పాఠ్య పుస్తకాల్లో ప్రచురించాలన్నారు. వడ్డె కులస్తులు నాయకత్వాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారం కోసం వివిధ స్థాయిల్లో నాయకులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాందేష్ సంతోష్, వనం శేఖర్, విజయ్ అగర్వాల్, మక్కల సాయినాథ్, కుల సంఘం సభ్యులు అల్లెపు రాజు, ఎల్లయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్‌లో..

రెంజల్: సాయుధ పోరాట వీరుడు వడ్డె ఓబన్న జయంతిని రెంజల్ మండలంలోని సాటాపూర్‌లో మండల వడ్డెర సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఎత్తరి సాయిలు, ప్రధాన కార్యదర్శి ఆటో శేఖర్, మాజీ సర్పంచ్ ఎఖార్ పాషా, నితిన్, గిరి, గంగాధర్, చంద్రశేఖర్, రంగయ్య, గంగస్వామి, గురువయ్య, హన్మంతు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బోధన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు అన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సాలూర మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ నేతృత్వంలో సాలూర క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4 పోటీలు కొనసాగుతున్నాయి. శనివారం బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై మచ్చేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామ యువకులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడి గ్రామ యువకులను ఉత్సాహపర్చారు. టోర్నీ నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్‌ను రూరల్ సీఐ అభినందించారు. నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



శిక్షణ ప్రారంభం



మాక్లూర్: జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అడవి మామిడిపల్లిలో సమతా సైనిక్‌దళ్ శిక్షణ శిబిరాన్ని జాతీయ నాయకులు సంజయ్ బోధి కస్తూరి, ప్రభాకర్ గుడ్‌పాలే ప్రారంభించారు. సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండారి రాములు నేతృత్వంలో రెండు రోజుల పాటు కొనసాగే శిక్షణలో మొదటి రోజు దళిత యువకులు తమను తాము రక్షించుకునే విధంగా ప లు అంశాల్లో శిక్షణ తీసుకున్నారు. కార్యక్రమంలో తెడ్డు శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శ్రీగోదాదేవి రంగనాథ కల్యాణం



నిజామాబాద్ రూరల్: నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న రంగనాథ్ స్వగృహంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. గత 15 ఏళ్లగా స్వగృహంలో శ్రీగోదా సహిత రంగనాథ కల్యాణం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతనవైపు వెళ్లేందుకు ఈ కల్యాణం దోహదపడతాయని తెలిపారు. అనంతరం రంగనాథ్ దంపతులను భక్తులు సన్మానించారు.

వైభవంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం



డిచ్‌పల్లి: వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శనివారం డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలోని శ్రీహరిహర క్షేత్రంలో శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. వేద పండితులు సాయికుమార్ శర్మ, సుమిత్ శర్మ, కాళీదాస్ శర్మ, ప్రదీప్ శర్మ, ప్రవీణ్ దేశ్‌పాండే ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో అన్నదానం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రామ కమిటీ సభ్యులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నర్సారెడ్డి, బాల్‌కిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గంగారెడ్డి, సతీశ్, మాజీ వైస్ ఎంపీపీ జీతేందర్‌నాయక్, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్యనగర్‌లో..



నిజామాబాద్ రూరల్: ఆర్యనగర్‌లోని అక్షర భారతి పాఠశాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆర్యనగర్ అభయ వీర హనుమాన్ మందిర కమిటీ హాల్‌లో పాఠశాల ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం చేసినట్లు పాఠశాల యజమాని దాసరి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో అభయ వీర హనుమాన్ కమిటీ అధ్యక్షుడు రాజమౌళి గుప్తా, కోశాధికారి హనుమాన్లు, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం



సంజీవ్‌రెడ్డి



పార్టీ కార్యాలయంలో ప్రసాద్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఎంపీ అర్వింద్

సిరికొండ/ నిజామాబాద్ రూరల్/ జక్రాన్‌పల్లి: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల బీజేపీ నూతన అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు వారికి ఎంపీ ధర్మపురి అర్వింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి నియామక పత్రాలను హైదరాబాద్‌లో అందజేశారు. బీజేపీ సిరికొండ మండల నూతన అధ్యక్షుడిగా హుస్సేన్‌నగర్‌కు చెందిన గుర్రాల సంజీవ్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షుడిగా మూల జనార్దన్‌రెడ్డి, జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడిగా కన్నెపల్లి ప్రసాద్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.. తమ నియామకానికి కృషి చేసిన ఎంపీ అర్వింద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్: ఆర్మూర్ పట్టణ కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొ ని ఆదివారం ఎస్ఎస్‌కే సమాజ్, యువజన సమాజ్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించనున్నట్లు సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్షత్రీయ కులస్తుల మహిళలు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని సభ్యులు కోరారు.

పోతంగల్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పో టీలు నిర్వహించనున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఉదయం పది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



మాక్లూర్: మండల పరిధిలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం 32వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (ఆర్‌వోసీ తెలంగాణ) టి యశ్వంత్‌రావు, పాఠశాల చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, విద్యార్థుల తల్లి తండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవయవదాతల అసోసియేషన్ సహాయ కార్యదర్శిగా ప్రేమ్‌లాల్



బానోత్ ప్రేమ్‌లాల్

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ నేత్ర, శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మోపాల్ మండలం ముదక్‌పల్లి పీఎస్ ఉపాధ్యాయుడు బానోత్ ప్రేమ్‌లాల్ నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ప్రేమ్‌లాల్‌ను నియామకానికి సంబంధించి రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ ఉత్తర్వులు జారీచేశారు. తనను రాష్ట్ర సహాయకార్యదర్శిగా నియమించినందుకు ప్రేమ్‌లాల్ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,400	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,185	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	60	100	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	70	100
మెంతికూర	25	50	చామగడ్డ	50	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.15,10.35, 2.15,5.45,9.15
స్క్రీన్-2	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45,11.15, 2.45,6.15,9.50
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)-8.10,11.45, 3.15,6.45,10.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-4.30, 8.00,11.30,3.00,6.30,10.00
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్(తెలుగు)- 5.30,9.00, 12.30,4.00,7.30,11.00
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 5.10,8.40, 12.10,3.40,7.10,10.40
స్క్రీన్ -4	గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.00,7.30, 11.00,2.30,10.25; పుష్ప-2(తెలుగు)- 6.00
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	గేమ్‌ఛేంజర్(తెలుగు)
నటరాజ్	గేమ్ ఛేంజర్(హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

సంక్షిప్తం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పెర్కిట్: భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.12 వేలు ప్రకటించడాన్ని హర్షిస్తూ ఆర్మూర్ మండలం కోమన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార చంద్రమోహన్, చిన్నా రెడ్డి, తలారి రాకేశ్, నవీన్ రెడ్డి, లవన్ కుమార్, భూమా రెడ్డి, మహేందర్, చిన్నా రెడ్డి, ప్రవీణ్ గౌడ్, రాజేశ్వర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ మాజీ సర్పంచ్ సక్కారం అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట సుంకెట రవి, సుంకెట బుచ్చన్న, నిమ్మ రాజేంద్రప్రసాద్, ప్రదీప్, శ్రీను, పడిగెల ప్రవీణ్‌రెడ్డి, గోపిడి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

రుద్రూర్/ పెర్కిట్: రుద్రూర్ మండల కేంద్రంలో ప ద్మశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను సంఘ ప్రతినిధులు శనివారం ఆవిష్కరించారు. ఆర్మూర్ మండలం మగ్గిడిలోని అగ్గు స్వామి ఆశ్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాల య మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ వితరణ

వేల్పూర్: మండల కేంద్రంలో జంబి హనుమాన్ ఆలయానికి కుమ్మరి రాజారపు లసుంబాయి స్మారకార్థంగా వారి కుమారులు మైక్‌సెట్‌ను శనివారం వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగెల రాధామోహన్, రాజారపు రాజన్న, లింగన్న, రాజేశ్వర్, రాజలింగం పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రుద్రూర్: కోటగిరి మండలం సుద్దులంలో కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బీజేపీ కార్యకర్త గజానన్ యాదవ్ కుటుంబ సభ్యులకు శనివారం కోనేరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ. 10వేల ఆర్థికసా యాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎముల నవీన్, హరికృష్ణ, జి జగదీశ్, శివకుమార్, సాయిలు, రోషన్, నీలేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కాలనీవాసుల నిరసన



బాల్కొండ: మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో సెప్టింక్ ట్యాంకులు పగిలిపోయి దుర్వాసన వస్తోందంటు కాలనీ వాసులు శనివారం నిరసన తెలిపారు. జీపీ కార్యదర్శికి పలు మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.